**తెలంగాణ ప్రభుత్వము**

**మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖా:: కామారెడ్డి జిల్లా**

**కామారెడ్డి జిల్లాలో అంగన్ వాడి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**నోటిఫికేషన్ సంఖ్య: A/262/2026,** **తేది: 08-07-2026**

## నోటిఫికేషన్

కామారెడ్డి జిల్లాలోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ పరిధిలో గల ఐ.సి.డి.యస్ బాన్స్ వాడ , దోమకొండ, కామారెడ్డి, మద్నూర్ మరియు ఎల్లారెడ్డి ప్రాజెక్టుల లో ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్లు మరియు గిరిజన ప్రాంతంలో అంగన్వాడి సహాయకురాలు పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళ అభ్యర్థినుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరనైనది.

**ముఖ్యమైన తేదిలు :**

- దరఖాస్తు ప్రారంభ తేది : **09/07/2026**
- దరఖాస్తు చివరి తేది : **25/07/2026** వరకు సాయంత్రము 5.00 గంటల వరకు

క్రింద తెలిపిన వెబ్ సైటు లో దరఖస్తు చేసుకోగలరు, ఖాళీలు, విద్యార్హత మరియు సంభదించిన పూర్తి వివరములు **http://wdcw.tg.nic.in** వెబ్ సైట్ నందు పొందగలరు.

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు పేరు | ఖాళీ పోస్టు వివరాలు | | మొత్తం |
|---|---|---|---|---|
| | | ఆంగన్ వాడి టీచర్లు | అంగన్ వాడి సహాయకురాలు | |
| 1 | బాన్స్ వాడ | 22 | 24 | 46 |
| 2 | దోమకొండ | 15 | 26 | 41 |
| 3 | కామారెడ్డి | 12 | 14 | 26 |
| 4 | మద్నూర్ | 25 | 10 | 35 |
| 5 | ఎల్లారెడ్డి | 21 | 21 | 42 |
| మొత్తం | | 95 | 95 | 190 |

**అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు:**

- **విద్య:** సదరు అభ్యర్ధునీలు తప్పనిసరిగా ఇంటర్ ఉత్తీర్ణులై ఉండవలయును.
  ఆయా (హెల్పర్) పోస్ట్ కు ఇంటర్ అభ్యర్థినులు లేని యెడల 10వ తరగతి ఉత్తీర్ణులైన వారిని ఎంపిక పరిగణలోకి తీసుకోబడును.
- **వయస్సు:** 01/07/2026 నాటికి 18 సంవత్సరములు నుండి 35 సంవత్సరములలోపు ఉండాలి.
- **స్థానికత:** దరఖాస్తు చేసుకోబోయే మహిళలు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా స్థానిక వాస్తవ్యులై ఉండాలి.
  **గ్రామీణ ప్రాంతానికి** సదరు **గ్రామ పంచాయతీకి** చెందిన వారు అయి ఉండాలి.
  **పట్టణ ప్రాంతానికి** సంబందిత **వార్డ్** కు చెందిన వారు అయి ఉండాలి.
  **ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఎస్టీలకు** కేటాయించిన అంగన్ వాడీ టీచర్ మరియు అంగన్ వాడీ హెల్పర్ పోస్టులకు అదే హామ్లెట్/ ఆవాసం (Habitation) కు చెందిన **ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.**
  **ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఎస్సీలకు** కేటాయించిన అంగన్ వాడీ టీచర్ మరియు అంగన్ వాడీ హెల్పర్ పోస్టులకు అది గ్రామపంచాయతీకి చెందిన **ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.**

సంబందిత తహసిల్దార్ గారిచే ధృవీకరించిన నివాస ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జతచేయవలయును. ఈ నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఒక సంవత్సరము లోపు తీసుకున్న నివాస ధ్రువీకరణ పత్రములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

- రిజర్వేషన్: పోస్టువారీగా నిర్దేశించిన రోస్టర్ పాయింట్ (కులం/వర్గం)కు సంబంధించిన అభ్యర్ధనులు మాత్రమే అర్హులు. ఒక వేళ అభ్యర్దిని పేరులో ఏమైనా మార్పు ఉన్నట్లయితే అది గెజిట్ లో గాని, కోర్టు ఉత్తర్వులు గాని ఉంటేనే ఆ అభ్యర్దిని పేరును పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

**దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులు వారు** దరఖాస్తు చేసుకున్న అంగన్ వాడి కేంద్రము యొక్క సంబందిత ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు కార్యాలయములో తేది: **28.07.2026** నుండి **01.08.2026** వరకు అన్ని కార్యాలయ పని వేళలలో ఒరిజినల్ ధ్రువపత్రాలను, **attested (Gazetted) Xerox (2), attested (Self) Xerox (1)** కాపీలతో పరిశీలనకు సమర్పించవలెను. లేని యెడల వారి దరఖాస్తులను పరిగణనలోనికి తీసుకొనబడవు.

**అభ్యర్థుల ఎంపిక క్రింది ప్రమాణాల ఆధారంగా జరుగుతుంది:**

- ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ – 70 మార్కులు.
- ప్రత్యేక కేటగిరీలు : వితంతువులు -5 మార్కులు, అనాథలు -10 మార్కులు, దివ్యాంగులు-5 మార్కులు
- జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ – 10 మార్కులు.

దరఖస్తు http://wdcw.tg.nic.in వెబ్ సైట్ నందు మాత్రమే అప్లై చేయగలరు.

**ఈ క్రింద తెలపబడిన వికలాంగులైన అభ్యర్థినులు కూడా దరఖాస్తు చేసుకోనవచ్చు.**

1. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
2. అంధత్వం ఉన్నప్పటికీ (Escort) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించు కోగలిగిన వారు.
3. కాళ్ళు, చేతులకు సంబందించిన అంగ వైకల్యం కలిగినప్పటికీ పూర్వ ప్రాదమిక విద్యను నేర్పుటకు గానీ, పిల్లల సంరక్షణ కు ఏలాంటి ఆటంకం లేకుండా చేయగలిగిన వారు.

**ఆన్లైన్ అప్లోడ్ చేయావలసిన ధ్రువపత్రాలు (Scanned copies)**

1. పుట్టిన తేది / వయస్సు దృవీకరణపత్రము ( SSC certificate).
2. కుల దృవీకరణ పత్రము తహసిల్దార్ చే
3. విద్యార్హత దృవీకరణపత్రము. ఇంటర్/ ఆ పై విద్య అర్హతలు మార్కుల జాబితా,
4. నివాస దృవీకరణపత్రము తహసిల్దార్ చే
5. అంగవైకల్యం కలిగిన వారు సదరం సర్టిఫికెట్
6. వితంతువు అయితే భర్త మరణ దృవీకరణపత్రము.
7. అనాధ అయితే అనాద సర్టిఫికేట్.
8. వోటర్ ఐ.డి కార్డ్.
9. ఆధార్ కార్డ్.

**ప్రాజెక్టుల వారీగా ఖాళీల పూర్తి వివరాలు జతపరచడం అయినది.**

ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు పరచటానికి గానీ, మార్పులు చేయడానికిగానీ జిల్లా కలెక్టర్/చైర్మెన్ కామారెడ్డి గారికి పూర్తి అధికారం కలదు. ఆన్లైన్ లో అప్లై చేయకుండా మాన్యువల్ దరఖస్తులు సి.డి.పి.ఓ/DWO/ప్రజావాణిలో సమర్పించిన దరఖస్తులు పరిగణనలోకి తీసకోబడవు.

(జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయనైనది).

సం/-
జిల్లా కలెక్టర్
జిల్లా స్థాయి సెలెక్షన్ కమిటీ,కామారెడ్డి జిల్లా.

సం/-
**జిల్లా సంక్షేమ అధికారి**
**మహిళా, శిశు, దివ్యాంగుల మరియు**
**వయోవృద్ధుల శాఖ, కామారెడ్డి.**
8/7/26 (FAC)

# అంగన్‌వాడీల్లో కొలువులు

## 95 చొప్పున టీచర్, సహాయకురాళ్ల పోస్టులు

**కామారెడ్డి నేరవిభాగం, న్యూస్‌టుడే:** జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, సహాయకురాళ్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి ప్రసన్న బుధవారం పేర్కొన్నారు. జిల్లాలో 95 అంగన్‌వాడీ టీచర్లు, 95 సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటికి అర్హులైన అభ్యర్థినులు ఈ నెల 9వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

☛ **విద్యార్హతలు:** టీచర్ పోస్టుకు ఇంటర్ తప్పనిసరిగా పూర్తి చేసి ఉండాలి. అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టుకు కూడా ఇంటర్ అవసరం. ఒకవేళ ఆ అర్హత ఉన్నవారు అందుబాటులో లేకుంటే పదో తరగతి ఉత్తీర్ణుల దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోనున్నారు.

☛ **వయస్సు:** 2026, జులై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి 35 ఏళ్లలోపు వయస్సు గల మహిళా అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు.

☛ **స్థానికత:** అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థినులు స్థానికులై ఉండాలి. తహసీల్దార్ నుంచి పొందిన నివాస ధ్రువీకరణ పత్రాన్ని ఎంపిక ప్రక్రియలో సమర్పించాలి.

☛ **వెబ్‌సైట్:** wdcw.tg.nic.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి. ఖాళీలు, విద్యార్హతలు, రిజర్వేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.